


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 8 జనవరి 2025 13 పేజీలు


## గురుకుల పాఠశాలలో

# ఫుడ్ పాయిజన్

- 23 మంది విద్యార్థులకు అస్వస్థత
- హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆందోళన
- ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా



**సూర్య కరీంనగర్ ప్రతినిథి**

కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతి బాఫూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 1 గంటలకు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో 21 మందిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు.పాఠశాలలో మొత్తం 436 మంది విద్యార్థులు ఉండగా అందులో 409 మంది విద్యార్థులు రాత్రి భోజనం చేశారు. సాయంత్రం స్నాక్స్‌లో బబ్బర్లు ఇవ్వగా రాత్రి బోజనంలోకి కాలిఫ్లవర్ కూర తినడంతో(మిగతా 2లో)



## పట్టణ సమగ్ర అభివృద్ధికి

# ప్రణాళిక బద్ధంగా చర్యలు

- మంథని పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం
- 24 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు మంథనిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి మంథని పట్టణంలో పర్యటించి, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ (మిగతా 2లో)



## ఆక్రమణకు గురైన మూడు ఎకరాల

# ప్రభుత్వ భూమి అప్పగింత

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అందజేత

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని తంగళ్ల పల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సున్నుల కుమాం౦స్వామి తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమా వేశ మందిరంలో (మిగతా 2లో)



## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో


# మెరుగైన వైద్యం అందించేలా కృషి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిథి**

జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ (మిగతా 2లో)




# గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 1 గంట సమయంలో కడుపు నొప్పిగా అనిపిస్తుంది అని పిల్లలు లేవగా మరికొంత మందికి కూడా ఒకరి తర్వాత ఒకరు రెండు మూడు సార్లు వాంతులు చేసుకోవడంతో వెంటనే పాఠశాల సిబ్బంది కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం విద్యార్థులు కుదుట పడ్డారు. వారిని అన్ని రకాల పరీక్షలు నిర్వహించామని భయపడాల్సిన అవసరంలేదని అందరు ఆరోగ్యంగానే ఉన్నారని వైద్యులు తెలిపారు. ఫుడ్ పాయిజన్ గురించి తెలుసుకున్న కరీంనగర్ అదరపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవో మహే శ్వర్, జిల్లా వైద్యాధికారి హుటాహుటిన ఆసు పత్రికి వచ్చి విద్యార్థినులు, వైద్యులతో మాట్లా డారు. అనంతరం పిల్లలను పాఠశాలకు తరలి ంచగా అధికారులు పాఠశాలకు వెళ్లి పాఠశా లలోని వంటశాల, తాగు నీరు వంటలను పరిశీలిం చారు. ప్రతి రోజూ




అందిస్తున్న భోజనం వివరాలను పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికగా అందులో 21 మందిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. తమ పిల్లలు అస్వస్థతకు గురయ్యారని సమాచారం తెలుసుకున్న విద్యార్థినులు తల్లిదండ్రులు ఉదయానికల్ల ఆసుపత్రికి చేరుకున్నారు. పిల్లలకు ఎటువంటి ప్రమాదం లేదని తెలిసి ఉపిరిపీల్చుకున్నారు.

**విద్యార్థి సంఘాల ఆందోళనలు**

గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థత కు గురైన సమాచారం అందుకున్న ఎస్ఎఫ్ఐ, బీజేవైఎం,విద్యార్థి సంఘాల నాయకులు ఆసుపత్రి వద్ద పరామర్శించి పాఠశాల వద్ద ఆందోళన నిర్వహించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించకపోవడాం వల్లే అస్వస్థతకు గురయ్యారు అని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీ ఆర్ ఎస్ వి జిల్లా కన్వీనర్ పొన్నం అనిల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయడంతో పాటు కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఇదే విషయంపై సమాచారం అందుకున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని విద్యార్థినులతో,. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్తితి తెలుసుకున్నారు.

**కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా...**

కరీంనగర్ లోని శర్మనగర్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో ఫుడ్ పాయిజన్



పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. ఢిల్లీ నుండి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసిన కేంద్ర మంత్రి విషయం అడుగగా క్యాబేజీ కూర తినడంవల్ల విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని కలెక్టర్ వివరించి నారు. ప్రస్తుతం విద్యార్థులంతా క్షేమంగా ఉన్నా రని, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారని పేర్కొన్నరు. గురుకులాలు, హాస్టళ్లలో భోజనం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడొద్దని సూచించారు.

**- గురుకుల జాయింట్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శన**

అస్వస్థత కు గురైన కరీంనగర్ గురుకుల పాఠశాలని గురుకుల జాయింట్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ హర్ష అన్నారు. మంగళవారం వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, ఎం.ఎల్.హెచ్.పి పని తీరు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షణ జరగాలని, ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ మహిళలను రెగ్యులర్గా మానిటర్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలకు రెగ్యులర్ గా చెక్ అప్ సకాలంలో జరగాలని, ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం కావాలని అన్నారు. జిల్లాలో ఎన్.సి.డి సర్వే బాగా జరుగుతుందని, ఇప్పటి వరకు 92 శాతం సర్వే పూర్తయిందని, జనవరి నెలాఖరు వరకు మిగిలిన సర్వే పూర్తి చేసి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 5 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు రెగ్యులర్ గా నిర్వహించాలని, ఎదుగుదలలో సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, పిల్లలకు ఉన్న సమస్యలు గుర్తించడంతో పాటు వాటికి చికిత్స అందించడం కూడా చాలా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పని చేసే మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం.ఎల్.హెచ్.పి) మరింత మెరుగ్గా సేవలు అందించేలా వారికి అవసరమైన తోడ్పాటు ప్రోగ్రాం అధికారుల ద్వారా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆసుపత్రి, సుల్తానాబాద్ ఆసుపత్రి, మంథని ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని, ఓపి సమయంలో ఆస్పత్రిలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని , ఆసుపత్రిలో వైద్యుల సమయ పాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యా లు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సెగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జి, పెద్దపల్లి, గోదావరి ఖని,కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో, శ్రీరామ్ నగర్ నుంచి మాత శిశువు హాస్పిటల్ , పోచమ్మ వాడ నుంచి గోదావరిఖని క్రాస్ రోడ్ , లైన్ గడ్డ, గంగాపురి క్రాస్ రోడ్, గిట్ల రమణారెడ్డి విగ్రహం, కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. పట్టణంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణం, వివిధ వార్డులలో సిసి రోడ్లు, సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులను 8 కోట్ల 14 లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. ఈరోజు మొత్తం పట్టణంలో 24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. 6 నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులకు సూచించారు. గత 10 సంవత్సరాలలో మంథని ప్రాంతం ఆశించిన అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ 140 కోట్లతో గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని మంత్రి తెలిపారు. మంథని పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేం దుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఆలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ రాజయ్య ,ఈఈ సంపత్,ఏ.ఈ.మౌనిక,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సంచుల కుమారస్వామి గ్రామ సర్వే నెంబర్ 464లో గల 3 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటిదాకా దాదాపు 250 ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## అస్వస్థకు గురైన మహాత్మా జ్యోతిబాపూలే గురుకులం విద్యార్థినులను పరామర్శించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో అస్వస్థకు గరై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు. అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కాలిఫ్లవర్ కూర తిన్నామని రాత్రి పదకొండు గంటల సమయంలో కొందరికి కడుపు నొప్పి కొందరికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయని నరేందర్ రెడ్డితో విద్యార్థినులు చెప్పారు. ముప్పై మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారని అందులో ఇరవై మంది స్వల్పంగా మిగితా పది మంది కొంత ఎక్కువగా ఎక్కువగా అస్వస్థకు గురయ్యారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అస్వస్థకు గల కారణాలను ల్యాబ్ ద్వారా పరీక్ష చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డిని నరేందర్ రెడ్డి కోరారు. సూపరింటెండెంట్ వీరారెడ్డి మాట్లాడుతూ స్వల్పంగా అస్వస్థకు గురైన విద్యార్థినులకు మందులు ఇచ్చి పంపించామని మిగితా వారికి చికిత్స చేసి పంపిస్తామని అస్వస్థ కు గల కారణాలను విశ్లేషించి నివేదిక అందజేస్తామని తెలిపారు. సుడా చైర్మన్ వెంట తాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెరాజ్,అశ్రాఫ్,బషీర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,నదీమ్,ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

## కళాశాల విద్యార్థులకు అల్పాహారం అందజేత

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుకునే విద్యార్థులకు మంగళవారం అల్పాహారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు పరీక్షల సమయంలో అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటుండడం వల్ల వారికి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం కళాశాల అధ్యాపకులంతా కలిసి అల్పాహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వనమాల మురళీమోహన్, విజేందర్ రెడ్డి, తులసీదాస్, పున్నం చందర్, వాసుదేవ రావు, బండి రాజశేఖర్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**సూర్య వేములవాడ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా పాలన సాగిస్తుందనిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో 33 లక్షల విలువ గల 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను, 8లక్షల 02 వేల విలువ గల 21 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే బిఆర్ఎస్ వారు 10 ంవత్సరాలలో చేయలేని పనులను చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం లో చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లుమాట్లాడుతున్నారన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేకపోయారని, మేము 4696 ముంపు గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కింద ఇస్తే మిగతావి ఎందుకు ఇయ్యలేదని అంటున్నారే మీ హయాంలో ఒక్క ఇల్లు కూడా ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు.ఏటా 100 కోట్లు ఇస్తానని మీ నాయకుడు రాజన్నకే శఠగోపం పెట్టాడని గుర్తు చేశారు. రాజన్న ఆలయ విస్తరణ, రోడ్ల వెడల్పు, అన్నదాన సత్రం నిర్మాణం, ముంపు గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలు చూసి ఓర్వలేకే ఇంటి పత్రికలో రోత పుట్టించే రాతలు రాస్తున్నారని, పిచ్చిపిచ్చి కథనాలు రాస్తూ కేటీఆర్ మెప్పు పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. మిగతా ప్రభుత్వం హయాంలో వారు రాజన్న కోడెలను



వ్యాన్లలో కుక్కి పంపారని, రాజన్న కోడెలను రైతులకు ఇచ్చే సంస్కృతి తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని కొనియాడారు. రాజన్న సొమ్ము అనా పైసా కూడా వృధా కానివ్వనని, మొన్నటి రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ బిఆర్ఎస్ భవన్ కు ప్రభుత్వం ఎకరమిస్తే రెండు ఎకరాలు కబ్జా అయిందని చెప్పడం జరిగిందని అన్నారన్నారు. బీఆరెస్ అనుచరులు ప్రైమ్ ట్రైన్ టైం లొకేషన్ లో కబ్జాలు చేశారని ఇదివరకే చెప్పడం జరిగిందని, మళ్లీ రోత పుట్టించే రాతలు రాస్తూ సమాధానం చెప్పలేదు అనడం మీకే చెల్లిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే ఓర్వలేక వ్యక్తిగతంగా రాతలు రాస్తున్నారని తెలిపారు. బీఆరెస్ నాయకుల వాలకం చూస్తే ఆడలేక ఓడ మద్యలో అనుచందన మారిందన్నారు.కొదురుపాకలో ప్రజా సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే దానిపై కూడా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.ఒక బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్యేకు దరఖాస్తులు ఇస్తే చూసి ఓర్వలేక పోతున్నారన్నారు.సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే తప్పేంటని వాఖ్యానించారు. చిన్నప్పుడు ఆడుకున్న అమ్మమ్మ ఊర్లో ఒక బీసీ బిడ్డకు దరఖాస్తులు ఇస్తే చూసి కేటీఆర్ ఓర్వలేక పోతున్నారన్నారు.మేము ప్రజలకు జవాబు దారితనంగా పనిచేస్తున్నామని, 1000 కోట్ల అభివృద్ధి ఎక్కడ అంటున్నారని, ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 700 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన చేశారన్నారు. కావాలంటే శిలాఫలకాలను వెళ్లి చూసుకోవాలని సూచించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులకు 325 కోట్లను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, ఇప్పటికైనా కొందరి మెప్పు పొందడానికి రాస్తున్న రోతలు పుట్టించే రాతలను మానుకోవాలన్నారు. రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నానని స్పష్టం చేశారు.దొరగారు చేతిలో బందీ అయిన తెలంగాణ ఏడు లక్షల కోట్ల అప్పులోకి నెట్టారని, గతం లో సంవత్సరానికి 6000 కోట్ల వడ్డీ కడితే దొర గారి నిర్వాకం వల్ల నెలకు 6000 కోట్ల వడ్డీ కట్టే పరిస్థితి ఏర్పడ్డాయన్నారు.అయినా కూడా సంక్షేమం అభివృద్ధి ఎక్కడ కూడా ఆపడం లేదని, ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు.రైతుల రైతు కూలీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని, రాష్ట్రంలో భూమి లేని సుమారు 15 లక్షల కూలీలకు 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు.అర్బన్ మండలంలో మొన్నటి రోజున 2 కోట్ల 60 లక్షల ఈజీఎస్ నిధులు కేటాయించడం జరిగిందని, ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిగా ప్రజలందరికీ తోడుగా ఉండి వాటిని పరిష్కారాన్ని కృషి చేస్తున్నానన్నారు.

# ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి

**- విద్యాలయాల ఆవరణలో స్వచ్ఛత పనులు చేపట్టాలి**

**- ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రతి గ్రామం శుభ్రంగా ఉండేలా పరిశుభ్రత పనులు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు,ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిత్యం ఉదయం 9 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, మురికి కాలువలు లేని చోట కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మించాలని ఆదేశించారు. తాగు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పైప్ లైన్ లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరి చేయించాలని సూచించారు. ప్రతి రోజూ



గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలని పేర్కొన్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. ఇంకా ఎక్కడైనా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని వారు ఉంటే వారికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**- విద్యాలయాల పై ప్రత్యేక దృష్టి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాలయాల ఆవరణలో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని, చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. ప్రతి విద్యాలయానికి నిత్యం నీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, డీఎల్పీఓ నరేష్, ఎస్బీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజా ప్రపుల్ల రెడ్డి పంక్షన్ హాల్లో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిదులు,అధికారులు



నాయకులు.నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ కొండంత అండగా నిలిచిందని పేర్కొన్న ప్రజాప్రతినిదులు.సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని వెల్లడి.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమం లో సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, ఏఎంసి ఛైర్మన్ స్వరూప,వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,తహసీల్దార్ జయంత్, ఏఎంసీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి

**- ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్**

**సూర్య వేములవాడ**

2025 మార్చి నెలలో జరిగే కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని పట్టభద్రుల



ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో ఓడి పోయానని, పట్టభద్రుల హక్కులకై మండలిలో పోరాడుతానని, న్యాయవా దిని అయిన నన్ను గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమ ంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కొడి మ్యాల పురుషోత్తం, పెంట రాజ్ కుమార్, కందుల క్రాంతి కుమార్, కట కం జనార్ధన్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, గుడిసె సుదర్శన్,బొజ్జ నరేష్,సాగరం శ్రీధర్ తదితరులున్నారు.

## మానసిక వ్యాధులపై విద్యార్థినిలకు అవగాహన

**సూర్య గంభీరావుపేట**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రముఖ సైకియాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మంగళవారం మానసిక వ్యాధులు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ సిహెచ్ఓ రమేష్ కళాశాల ప్రిన్సిపల్ సృజన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

**- డి ఇ వో బి. జగన్మోహన్ రెడ్డి**

**సూర్య బోయిన్పల్లి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి బి. జగన్మోహన్ రెడ్డి అన్నారు.



మంగళవారం బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును, మధ్యాహ్నం భోజన సౌకర్యాలను,పాఠశాల పరిసర పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన, పాఠశాల లోని సౌకర్యాలపై, పదవతరగతి ప్రత్యేక తరగతుల నిర్వాణపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఇఓ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కృత్యధార విద్యాబోధన చేయాలని, భాష నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. రానున్న పదవతరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాల విద్యాబాధన చేస్తున్న విద్యార్థులను పరీక్షలకు సిద్ధమయ్యేలా, వారికి ప్రత్యేక శిక్షణ తరగతులలో మంచి నైపుణ్యం పట్టు కలిగేలా చూసుకోవాలన్నారు. నిత్యం విద్యార్థులు పాఠశాలకు హాజరు అయ్యేలా చూసుకోవాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మధ్యాహ్న భోజన పథకం ను మెను ప్రకారంగా పాఠశాలలో మంచి రుచికరంగా వంట విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని డీఈవో పేర్కొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

బుధవారం 8 జనవరి 2025




## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 10న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై దేవస్థానంలోని ఈవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. సమావేశానికి ముందు దేవాలయంలోని ముక్కోటి ఏర్పాట్లను





అధికారులతో కలిసి పరిశీలించి అన్నదానం, దర్శనం టికెట్ల కౌంటర్లను ప్రారంభించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. గత ఏడాది ఏమైనా లోపాలు జరిగి ఉంటే వాటిని సమీక్షించుకుంటూ తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేద పండితులు, అర్చకుల సూచనల మేరకు సమయానికి వైకుంఠ ద్వారాలను తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలలు కనండి - వాటిని సాకారం చేయండి

**- అబ్దుల్ కలాం కలలను నిజం చేయండి - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య-కథలాపూర్**

కలలు కనండి వాటిని సాకారం చేయండి, అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయండి అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు విషయ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పదవ తరగతి ప్రారంభమని, విద్యార్థులు పరీక్షల భయం, బిడియం విడిచి స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని సూచించారు. మేము చదివే రోజుల్లో ఈలాంటి సదుపాయాలు లేవని, ఇపుడు ప్రభుత్వం మీ ఉన్నత చదువులకు అనేక సదుపాయాలను సమకూర్చుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు పదవ తరగతి తొలి మెట్టని, ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న ఆలోచన విధానాలను, సృజనాత్మకత ను పసిగట్టి వారిని ఉన్నత స్థానం అధిరోహించే దిశగా ప్రోత్సాహం అందించాలని కోరారు. పదవ తరగతిలో పదికి పది



సాధించాలని, దాన్ని సాధించిన విద్యార్థులను స్వయంగా నేనే సన్మానిస్తానని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదికి పది సాధించిన విద్యార్థులను హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని అన్నారు. రానున్న రెండు మాసాల్లో కష్టపడి చదివి పదికి పది శాతం సాధించాలని అన్నారు. మన ప్రాంతంలో ఎ టి సి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)ని రూ. 42 కోట్లతో రుద్రంగి లో మంజూరి చేశామని చెప్పారు. విద్యార్థులు రెండు నెలల పాటు సెల్ ఫోన్, టివిలకు దూరంగా ఉండి చదువు మీద దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఆనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. అంతకుముందు ప్రభుత్వ విప్ సాధారణంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, డి ఈ వో రాము, ఎం ఈ వో లొకినీ శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, రాధ కిసాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నల్ల రాజయ్య, రవి, రవీందర్, స్వామి,ఉపాధ్యా.యుల సంఘ భాద్యులు మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లె పరమేశ్వర్, బోగ శ్రీధర్, విష్ణు, పులికాంత శశిదర్, కృష్ణారావు, రవికుమార్, ఖలీద్ పాషా, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## బేకరీలలో మున్సిపల్ అధికారుల తనిఖీ

**సూర్య-కోరుట్ల**

మున్సిపల్ కమిషనర్ బట్టు తిరు పతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బెంగళూరు అయ్యం గార్ బేకరీ, కోరుట్ల మిల్క్ హౌస్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీన పరుచు కొని, గడువు అయిపోయిన తినుబండారాలు నిలువ ఉంచి అమ్మినవారికి సుమారుగా 6000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని వారు అమ్మే తినుబండారాలను గడువు తేది లోపల విక్రయించాలనీ దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.




## అధికారంలో ఉన్నామనే తల బిరుసు

**సూర్య, కోరుట్ల టౌన్**

రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో ఉండి వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ అని కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవని, పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేస్తున్నామని, లేదంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందనీ ఆయన హెచ్చరించారు.



## ఇసుక రిచ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం చిన్న కొల్వాయి లో ఉన్న ఇసుక రిచ్‌ను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళ వారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక డంపులను రెవెన్యూ ఎడి మైనింగ్ అధికారులు 118 ట్రాక్టర్ ట్రిప్పులను సేజ్ చేయడం జరిగింది. అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని రెవెన్యూ మైనింగ్ అధికారులకు ఆదేశించారు. ఏర్పాటు చేసిన ఇసుక రిచ్‌ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. అలాగే తహసీల్దార్‌ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటి కపుడు నిఘా ఉంచాలని తెలిపారు. అలాగే అధికారుల సమన్వయం చేసు కుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయా లని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట, జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ చైల్డ్ అవార్డు పొందిన చిన్నారి కళాకారిణి

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న మల్యాల నేహశ్రీ బెస్ట్ చైల్డ్ అవార్డు పొందింది. నేహశ్రీ చిన్నతనం నుండి భరత నాట్యం, ఫోక్ డాన్స్, షార్ట్ ఫిలింలో యాక్టింగ్, సినిమాల డ్యాన్స్‌లలో శిక్షణ పొందుతుంది.కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల యూట్యూబ్ స్టార్ల బాబా అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో చిన్నారి కళాకారిణి నేహశ్రీ నీ బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా సన్మానం చేసి, జ్ఞాపిక ను అందజేశారు.నేహశ్రీ ఇప్పటికే పలు షార్ట్ ఫిలింలో నటించింది. చిన్నతనంలోనే పలు అవార్డులు రావడం, ఇటిక్యాల గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన మల్యాల నరేష్, లత కూతురు నేహశ్రీని గ్రామస్తులు, పలువురు అభినందించారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రంలో ఇళులేని నీరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తున్న సిబ్బందిని ఇంటింటి సర్వేను కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళ వారం తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబంలను గుర్తించి మంజూరు చేస్తాము అన్నారు. దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిడి రవీందర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**

జగిత్యాల నియోజకవర్గం సారంగాపూర్ లో విధులు నిర్వహిస్తున్న పి.డి రవీందర్ మొట మొదటి కోకో ప్రపంచ కప్ టోర్నమెంట్లో టెక్నికల్ ఆఫీసర్ గా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్‌లో మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి డి రవీందర్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది జగిత్యాల క్రీడా అభిమానులు గర్వించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు పెద్ద పీట వేస్తున్నామని, రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఒలంపిక్ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నా రు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక ఎదుగుదల బాగుంటుంది అన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు అడువాల లక్ష్మణ్, చేట్పల్లి సుధాకర్, పి.డీలు భాస్కర్ రెడ్డి, విజ్ఞాన్, నాయక్, సామంత్ తదితరులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు

## - రుణమాఫీ, బోనస్, రైతు కూలీలకు రూ.6 వేలు - కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్ళు - కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక R K గార్డెన్స్ లో మంగళవారం రోజున గౌరవ ఎమ్మెల్యే విజయరమణా రావు గారు పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు.



సన్న వడ్లకు రూ.59.20 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ-రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటిగా ఉందన్నారు. ఒకవైపు విచారణ కు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో గౌరవ హైకోర్టులో క్వాష్ పిటీషన్ వేశారని అన్నారు. గౌరవ హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు సూచించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినూపల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భుతగడ్డ సంపత్, బండారి రామ్మూర్తి, సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్, అశ్రాఫ్, సయ్యద మస్రథ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం స్త్రీ నిధి సంస్థ ఏర్పాటు చేసిందని, మహిళలు స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని, మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఇచ్చే అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండాలని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు స్త్రీ నిధి సంస్థ ద్వారా రుణాలను అందించే విధంగా స్త్రీ నిధి సిబ్బంది, మెప్మా సిబ్బంది చూడాలని, ప్రతి సంఘ సభ్యురాలు జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని, సమాఖ్య సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పొదుపు రుణాల రికవరీ 100 శాతం జరిగేలా చూడాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలను అందించే సంఘ సభ్యులు ఆర్థిక సస్థిర జీవనోపాదులు పెంపొందించాలని తెలిపారు. జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి సుల్తానాబాద్, మంథని పట్టణ ప్రాంతాలలో మొత్తం 213 మహిళ సమాఖ్యల కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 6 కోట్ల 11 లక్షల రుణాలను స్త్రీ నిధి ద్వారా అందించడం జరిగిందని అన్నారు.రామగుండం పట్టణ సమాఖ్యలో 13 సంవత్సరాల తర్వాత స్త్రీ నిధి రుణాలు అందుబాటులోకి తెచ్చామని, రామగుండం సమాఖ్య సభ్యులందరూ రుణాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.3 లక్షల సౌభాగ్య రుణంతో కిరాణా షాపు, పెద్దపల్లి పట్టణ మహిళ సమాఖ్య లోని సి.హెచ్ స్వతంత్ర భారతి స్త్రీ నిధి ద్వారా 3 లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది కిరాణా షాపు పెట్టుకున్నామని, కిరాణా షాపుతో జీవన విధానం మెరుగుపడిందని, తక్కువ వడ్డీకి రుణం మంజూరు చేసిన స్త్రీ నిధి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. బోటిక్ & టైలరింగ్ జీవనోపాధి సుల్తానాబాద్ మహిళా పట్టణ సమాఖ్య చెందిన కొండా రాధా శ్రీనిధి సంస్థ ద్వారా మూడు లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది బోటెక్ & టైలరింగ్ జీవనోపాధి పెట్టుకోవడం జరిగిందని,




దీని వల్ల కుటుంబ ఆర్థిక అవసరాల తీరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.13 సంవత్సరాల తర్వాత రామగుండం పట్టణ మహిళా సమాఖ్య లో స్త్రీ నిధి రుణాలు రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్ అధికారుల చోరువతో 13 సంవత్సరాల తర్వాత ఈ ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి రుణాలు అందించడం ప్రారంభించారని, దీనివల్ల మైక్రో ఫైనాన్స్ సంసథలకు రుణాల కోసం వెళ్లడం లేదని, అతి తక్కువ వడ్డీకి స్త్రీ నిధి రుణాలు లభించడం చాలా సంతోషంగా ఉందని, స్త్రీ నిధి రుణాలు అందించడంలో చెరువు చూపించిన అదనపు కలెక్టర్, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబుతోనే మంథని ప్రాంతం అభివృద్ధి

## - మంత్రిని సత్కరించిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**



ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే మంథని ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం మంథని మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ముందుగా పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సత్కరించినారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతానికి ఎనలేని నిధులు తీసుకువస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మంథని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# మండల కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంను మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలోనీ అన్ని విభాగాలను పర్యవేక్షించారు. ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బందితో మాట్లాడారు. ఉపాధి కూలీల రోజు వారీ లేబర్ ఎంత మంది వస్తున్నారు? వారికి ఎలా పని కల్పిస్తున్నారు? ఎక్కడ పనిచేస్తున్నారు? అనే వివరాలను సేకరించారు. ఇందిరమ్మ ఇళ్లు సర్వే ఎంత వరకు పూర్తి చేశారు? సర్వేలో ఇంకా పూర్తి కాని వాటికి కారణాలు, వివరాలు అడిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఉపాధి ఈసీ రాసపల్లి లక్ష్మన్, జూనియర్ అస్సిటెంట్ ఎండీ. షరీఫ్,ఉపాధి టి.ఏలుమల్క అఖిల,లింగాల సుప్రియ,సీ.ఓ కొండ సత్యం,ఈ పంచాయతీ ఆపరేటర్లు నూతన,బోడ వెంకటేష్‌లు ఉన్నారు.

# సింగరేణి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరి మితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్‌ను రూపొందించినట్లు సీఎండీ నునవత్ బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు.42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్‌ను పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం కో-ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్డీ.ఎం. సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 3 రోజులు త్రాగునీటి సరఫరా నిలిపివేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి పట్టణం, పెద్దపల్లి మండలం, శ్రీరాంపూర్ మండలం, ఓదెల మండలంలోని కొన్ని గ్రామాలలో మూడు రోజులపాటు త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ మంగళవారం తెలిపారు.పట్టణంలోని శాంతి నగర్ వద్ద వేసిన పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు చేసేందుకు జనవరి 7 నుంచి జనవరి 9 వరకు త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# క్రైస్తవ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో ముద్రించిన క్రైస్తవ క్యాలెండర్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రైస్తవులు సమాజంలో ప్రజలందరి శాంతి కోసం ప్రార్ధనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పెంద్రు రమాదేవి, టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటి మెంబెర్ కాచే శశిభూషణ్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా (ఐఎంఐ) ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్ధన మందిరం సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, రామగిరి కుమార్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పుట్ట మధు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రవణ్ కుమార్ ఇటీవల మృతి చెందగా సదరు బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతకు ముందు మృతుడు శ్రవణ్ కుమార్ చిత్ర పటం వద్ద పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కమాన్ పూర్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పురి శ్రీనివాస్ యాదవ్, బీ.ఆర్. ఎస్ నాయకులు తోడేటి రాజీర్, ఆకుల కుమార్, తోడేటి రవి, జంజర్ల అనిల్, బోగే తిరుపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మానవతప్పిధం వల్లే రోడ్డు ప్రమాధాలు

## - రోడ్డు భద్రత మాసోత్సవాల్లో జిల్లా రవాణాశాఖధికారి శ్రీనివాస్

**సూర్య జగిత్యాల**

ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ అనే మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన బాధ్యత డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరిపై ఉందని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్తంగా మంగళవారం జగిత్యాల కొత్త బస్టాండ్‌లో డిపో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించగా డిటిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. జగిత్యాల పట్టణ సీ ఐ వేణుగోపాల్, ఎంవిఐ లు రామారావు, అభిలాష్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, కవిత రెడ్డి, ఆర్టీసీ, రవాణా శాఖ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతు రోడ్డు ప్రమాధాలు ఉగ్రవాధం, భూకంపాల కంటే ప్రమాధమని ఎక్కువగా వీటివల్లే మరణిస్తున్నారని అన్నారు. చిన్న నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని ప్రయానికుల బద్రతే లక్ష్యంగా వాహనాలు నడుపాలని ట్యాక్సీ, ఆటో, కార్లు, ఇతర పెద్ద




వాహనాల డ్రైవర్లకు సూచించారు. దేశంలో ప్రమాధాలు 2 శాతం జరిగితే మృతులు ఎక్కువగా 11 శాతం ఉంటున్నారని, భద్రత నిజాజీవితంలో ముఖ్యమని పేర్కొన్నారు. మైనర్లు డ్రైవింగులో ప్రమాదం జరిగితే 199ఏ ప్రకారం మైనర్ తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ దారునికి శిక్ష పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. 25 నుండి 30 ఏళ్ల యువత దేశానికి చాలా ముఖ్యమని చెబుతూ యువత ప్రమాదలా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పీడులో ఏమరుపాటు పనికి రాధని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదలను నివారుంచవచ్చన్నారు. ప్రయానికులను సురక్షితంగా గమ్యం చేర్చుతుందని ఆర్టీసీ సంస్థకు మంచి పేరుందని దాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ నిర్లక్ష్యం, దూకుడుతోనే ప్రమాధాలు జరుగుతున్నాయని, తాగి డ్రైవింగ్ చేయారాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, అర్సీ బుక్, ఇన్సూరెన్స్ కలిగి ఉంటే ప్రమాదం జరిగితే భీమా వర్తిస్తుందని హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాధాలను అరికట్టవచ్చన్నారు. భారత దేశంలో రోగాల ద్వారా కాకుండా రోడ్డు ప్రమాదలా వల్లనే ఎక్కువగా చనిపోతున్నారని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. జరిమానాలు కడుతున్నారు కానీ ట్రిపుల్ రైడ్, సెల్ ఫోన్ మాట్లాఫుతూ, లైసెన్స్ లేకుండా, రోడ్ సేఫ్టీ పాటించకుండా, మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని వీటిని పోలీస్ శాఖ ఉపేక్షించదని సీఐ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమాధలు జరుగకుండా, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడుపాలన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని పేరెంట్స్ కు ఆమె సూచించారు. హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ సునీత కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు.

# పద్మశాలి సంఘ భవనానికి నిధులు మంజూరు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోని అర్బన్ కాలని మార్కండేయ పద్మశాలి సంఘ భవనానికి ఇందూరు పార్లమెంట్ సభ్యుల ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ నుండి మంజూరు చేసిన మూడు లక్షల యాభై వెయిల (3,50,000)నిధుల మంజూరు ప్రతిని అర్బన్ కాలని మార్కండేయ పద్మశాలి సంఘ సభ్యులకు అందజేయడం జరిగింది. సంఘ సభ్యులు అందరూ ఇట్టి నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల బిజెపి పట్టణ అద్యక్షులు, బింగి వెంకటేష్ రాష్ట్ర ఓ బి సిమోర్చ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్, బొడ్ల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, పోతుగంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, గుద్దేటి రాజేందర్, శెట్టిపల్లి ఓం ప్రకాష్, శ్యామ్, సురేష్, రాహుల్, యాద గౌడ్, పత్తి సురేష్, పట్టణ ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు నేస్తంలో ప్రతి ఒక్కరైతు పాల్గొనాలి ఎంఎవో జ్యోతి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా యాసంగిలో మొక్కజొన్న సాగు యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. యాసంగి మొక్కజొన్న లో కత్తెర పురుగు యొక్క సమగ్ర యాజమాన్య పద్ధతులకు సంబంధించి ఇతర సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రాంరెడ్డి, పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్



రెడ్డి మాట్లాడి తెలుసుకున్నారు.

**-శాస్త్రవేత్తల సూచనలతో పంట సాగు చేస్తే అధిక లాభాలు ఎంఎవో జ్యోతి**

ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం ఉంటుంది రైతు నేస్తం కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రైతులు ప్రతి ఒక్కరు పాల్గొని తమకు ఉన్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుంది శాస్త్రవేత్తల సూచనలతో పంట సాగు చేసి అధిక లాభాలు పొందాలని రైతులను మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి, ఏఈవోలు రాజేష్, శ్రీలత, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి శ్రద్ధాంజలి గటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సాధారణ సమావేశం ప్రారంభించి, 23 అంశాలను పొందు పరచగా అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, డి.ఇ.ఇ సురేష్,



మేనేజర్ సి.హెచ్. శ్రీనివాస్, టి.పి.ఓ ఎ.ప్రవీణ్ కుమార్, జె.ఎ.ఓ వి.శివకుమార్, ఏ.ఇ అరుణ్ కుమార్ కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గడువంశీయ కులస్తులుగా గుర్తించడం హర్షణీయం

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా వేసిన బీసీ కమిషన్ ఎనిమిది అనుచిత వాక్యంలో కూడిన పలకలేని విధంగా ఉన్న కులాల పేర్లు మార్పిడిలో భాగంగా దొమ్మర కులానికి చెందిన వారిని గడ వంశీయులుగా గుర్తిస్తూ గెజిట్లో పొందు పరచడం హర్షణీయం అని ఆ సంఘం నాయకులు చంద రమేష్, చంద బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో తరాల నుండి ఉన్న తమ కులం పేరుని మార్చుడం హర్షంనీయం అని, వారి వారాహి దేవుడైన గడ వంశీయులుగా గుర్తించినందుకు ప్రభుత్వాన్ని గుండెల్లో గుర్తుంచుకుంటామని అన్నారు. ఇట్టి గెజిట్ నోటిఫికేషన్ రావడానికి కృషి చేసిన రాష్ట్ర నాయకత్వానికి ఉద్యోగుల సంఘానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు



తెలియజేస్తూ, త్వరలో ప్రభుత్వానికి క్షీరాభిషేకం చేస్తూనే ఉద్యమకారులకు సన్మానం చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కమిటీ మెంబర్ కురుసెంగ వేణు మాట్లాడుతూ పాలకులు ప్రభుత్వాలు ఎన్నో మారిన, కొన్ని కులాల రాతలు మారలేదని, దొమ్మర కులస్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న కులం పేరు మార్చుడం ఎంతో అభినందనీయం అని, గత ప్రభుత్వం కూడా వీరిని ఎంబీసీలుగా గుర్తించినప్పటికీ వీరికి ఎలాంటి లాభం చేకూరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయకుండా రోడ్డు పక్కన స్థలాలతో కోటీశ్వరులుగా కనిపించే వీరు కూటికి లేని పరిస్థితిలో ఉన్నప్పటికిని క్షేత్రస్థాయిలో గుర్తించి వీరికి ఉపాధి కల్పన కల్పించాలని అన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా ఏళ్లపై లెక్కించబడ్డ ఈ కులాలని రాయికల్ లో సమీకరించి సదస్సు నిర్వహిస్తమని అన్నారు. అట్టి సదస్సులో ఉద్యమకారులకు స్ఫూర్తి దాతలను ఘనంగా సన్మానిస్తామని, ఆదివాసుల దళిత హక్కుల పోరాటతో సమితి ఎప్పుడు వీరి వెంటే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గడ వంశీయ కుల పెద్దలు చంద పాపయ్య, పోచయ్య, పాపయ్య, శీను, కృష్ణ, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఓ వ్యక్తి సెక్స్ రాకెట్ను నిర్వహిస్తున్నట్లు సోమవారం రాత్రి కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఆ ఇంటిపై దాడి చేసి రెండు జంటలతో పాటు నిర్వాహకున్ని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా పట్టణలోని శివారు ప్రాంతాలలో కూడా ఇలాంటి అసాంఘిక కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు మరింత నిఘాపెంచిఅసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని కాలనీవాసులు కోరారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు వీటిలపై, నిర్వాహకుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామ ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్ లో మంగళవారం కలిశారు. తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ రఘురాముల కోట హామ్లెట్ గ్రామం ఒక గ్రామ పంచాయతీగా ఉన్నాయని, రఘురాముల కోటలో అన్ని వర్గాల కుల సభ్యులు ఉన్నారని, తిమ్మాపూర్ గ్రామంలో 600 వరకు ఒక ఎస్సీ జనాభా మాత్రమే ఉందని ప్రజల ఆకాంక్ష మేరకు తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష పుష్పార్చన

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధను ర్మాస ఉత్సవాలలో భాగంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు నరసింహ చారి బీరుపాెరై సేవ కాలం అనంతరం ఉత్సవమూర్తులకు పుష్పాలంకరణ చేసి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి నరసయ్య, అడంగల్ గోస్ట్ బృంద సభ్యులు, వెంకటేశ్వర స్వామి భజన మండలి సభ్యులతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎ ఈ వోలకు సన్మానం

**సూర్య - కథలాపూర్**



ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఎ ఈ వోలను మండల వ్యవసాయాదికారి యోగిత, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో వైష్ణవి, వీనీత మల్లాపూర్ మండలం దాంరాజ్‌పల్లి, మొగిలిపేట, ఫెమీనా యాస్మిన్ కోరుట్ల మండలం మోహన్ రావ్ పేటకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎ ఈ వో శేఖర్, మౌనిక, సంద్య రాణి, సుష్మా శ్రీ, రెట్కతులు తదితరులు ఉన్నారు.

# నిరుపయోగంగా ఓపెన్ జిమ్

## - పాడైపోయిన వ్యాయామ పరికరాలు - నిరాశగా వెనుదిరుగుతున్న స్థానికులు - మూలన పడిన పరికరాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల ప్రజలు వ్యాయామం చేసేందుకు వీలుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఐదేళ్ల క్రితం ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు పాఠశాలకు ప్రహరీ కూడా లేకపోవడంతో స్థానికులు జిమ్ ప్రేమికులు బాగానే వ్యాయామ కసరత్తులు చేశారు. కానీ ఏడాది క్రితం పాఠశాల ప్రహరీ గోడ ఏర్పాటు చేసి గేటుకు పాఠశాల సిబ్బంది తాళం వేస్తుండటంతో జిమ్ పరికరాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. ప్రజలు, ఆయా



గ్రామాల ప్రజలు ఉదయం వేళల్లో వాకింగ్ చేసేందుకు చాలా మంది వస్తుంటారు. సుమారు గంటన్నరకు పైగా వాకింగ్ చేసిన అనంతరం ఓపెన్ జిమ్ లలో వ్యాయామం చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. కానీ ఓపెన్ జిమ్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో చాలా మంది వ్యాయామం చేయకుండానే వెను తిరుగుతున్నారు. మరి కొంతమంది రోడ్డు పైనే వ్యాయామం చేసి సర్దిచెప్పుకుంటున్నారు. పరికరాలు ఉన్నప్పటికీ ఇలా రోడ్డుపైన వ్యాయామం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతు ందని ఆవేదన చెందుతున్నారు. పరికరాలు ఉన్నప్పటికి ఏర్పాటు చేయకపోవడం పై మండల అధికారుల తీరుపై ఆందోళన చెందుతున్నారు. ఐదేళ్ల క్రితం తెచ్చిన పరికరాలు ఇలా పట్టింపు లేకుండా పక్కన పెట్టడం వల్ల పరికరాలు శుభ్రంగా ఉన్నాయా లేక శిథిలమైపోయాయా అనే అనుమానాలు వెలువెత్తుతున్నాయి. ఓపెన్ జిమ్ చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి



నిరుపయోగంగా మారిపోయింది. వ్యాయామ సెంటర్ ను ఏర్పాటు చేయకుండా అధికారులు అలసత్యం వహిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓపెన్ జిమ్ పరికరాలను బాగు చేసి వాటిని వాడుకలోకి తీసుకొచ్చి ఓపెన్ జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, అంతే కాకుండా వ్యాయామం చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

## -రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న , మున్సిపాలిటీ పరిధిలో గల ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టా లని చూడు అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు, ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యా అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు



అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో జంక్షన్ రోడ్ల వద్ద అవసర మైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు ఆటో లకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించా లని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి వారం ఒకరు చనిపోతున్నారని, దిని నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి సూచిస్తూ జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే తంగళ్ళపల్లి, తిప్పాపూర్ % శ% రోడ్, గంభీరావుపేట్, కోనరావుపేట ముస్తాబాద్, చందుర్తి, బోయినపల్లి, కోదురుపాక జంక్షన్ వంటి 13 ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ప్రమాద నివారణ చర్యలు సూచించే గోడ ప్రతులు, పోస్టర్లను ఆవిష్కరించినారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్ అండ్ బీ. ఈ.ఈ. వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్షన్ , మున్సిపల్ కమిషనర్లు, లావణ్య,అన్వేష్, పి.అర్.ఈఈ సుదర్శన్ రెడ్డి , జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, ఆర్.టి.సి. డి.ఎంలు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

# 'ఖని' లో మరొకరిపై కత్తిపోట్లు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలో గత నెల 31న నంది శ్రీనివాస్ అనే యువకున్ని అతి దారుణంగా కత్తితో పొడిచి హత్యాయత్నం చేసిన ఘటన మరువకముందే తాజాగా మరొకరిపై కత్తులతో దాడి చేసిన ఘటన పట్టణంలో సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని రాంమందిర్ ఏరియాలో ఆర్ఎంపి ప్రాక్టీస్ నిర్వహిస్తున్న పి.యశ్వంత్ పై మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో తలపై పది చోట్ల దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కర్మగారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ మేల్ నర్సుగా పనిచేస్తున్న యశ్వంత్ రాంమందిర్ ఏరియాలో ఒక క్లినిక్ ఏర్పాటు చేసుకొని ఆర్ఎంపి ప్రాక్టీస్ చేస్తున్నాడు. అతని భార్య ప్రతిమ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం 2:30 నిమిషాల సమయంలో ఇంటికి వెళ్లి చూసేసరికి భర్త వంటగదిలో రక్తపు



మడుగులో పడి ఉన్నాడు. వెంటనే స్థానికుల సహాయంతో అతన్ని ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య కోసం కరీంనగర్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం యశ్వంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు లైంగిక దాడి చట్టాలపై అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళలు పనిచేసే చోట ఇబ్బం దులు, లైంగిక వేధింపుల నుండి రక్షించుకునే విధంగా లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన కల్పించా లని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా "తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్" నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖి చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపపట్టాలి అని జిల్లా కలెక్టర్ సముదా యము నందు పని చేస్తున్న ఉద్యోగులందరికి కూడా అవగాహన కలిగే విధముగా కార్యక్రమములు చేపట్టాలి అని సూచిస్తూ సఖి సిబ్బంది పనితీరు ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి డాక్టర్ నరేష్, తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ సీఈవో అటుకుల శ్రీనివాస్, సఖి కేంద్రం సి ఏ కట్కూరి లావణ్య, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న హుండీ ఆదాయం రూ.1.28 కోట్లు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూ. 1,28,77,106 రాగా, బంగారం 305 గ్రాములు, వెండి 8 కిలోల 200 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఈ హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శివ రామకృష్ణ భజన మండలి సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలని, పని నుండి విముక్తి కల్పించి బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు నిర్వహిం చనున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ లో భాగంగా అన్ని పని ప్రదేశాలలో బాల బాలికలను గుర్తించాలని, వారికి పని నుండి విముక్తి కల్పించాలని అన్నారు. జిల్లాలోని చిన్న పరిశ్రమలు, హోటళ్ళు ఇటుక బట్టీలు, క్వారీలు తదితర ప్రదేశాల్లో శిశు సంక్షేమ, కార్మిక శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని అన్నారు .ముఖ్యంగా గృహ కార్మికులుగా పిల్లలను నియమించుకుంటున్నారని, నివాస ప్రాంతాల్లోనూ, అపార్ట్మెంట్లలోనూ తనిఖీలు చేపట్టాలని అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీసు, కార్మిక శాఖ సమన్వయ ంతో పనిచేయాలని సూచించారు. గతంలో పని నుండి విముక్తి కల్పించిన పిల్లలు ప్రస్తుతం ఎటువంటి స్థితిలో ఉన్నారో పర్యవేక్షించాలని అధికారు లను ఆదేశించారు. బాల కార్మికులుగా ఉన్న కొంతమంది పలు సమస్యల తో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారిని గుర్తించి పని నుండి విముక్తి కల్పించేం దుకు తగిన చర్య తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించ రు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి మాట్లాడుతూ రేపటి తరం బాగుండాలంటే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అన్నారు. హోమ్ ఫుడ్ పనుల్లో బాలలను చేర్చుకుంటున్నారని, అధికా రులు సమన్వయంతో పనిచేసి వారికి విముక్తి కల్పించాలని కోరారు. అనంతర ం ఆపరేషన్ స్మైల్ కు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరి ంచారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డి సి ఎల్ సామ్యూల్, సిఐ రవీందర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డీఈఓ జనార్ధన్, డిసిపిఓ పర్వీన్, సిడిపిఓలు పాల్గొన్నారు.

# మీడియా హక్కులు కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలి - జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తేవాలి - ప్రజా సంఘాల నాయకుల డిమాండ్ - బస్తర్ మృతుడు చంద్రకార్‌కు నివాళి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




మీడియా హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు చంద్రకార్‌కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నివాళు లర్పించారు. టీయుడబ్ల్యూజె దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాసు. అశోక్, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్థర్ లో జర్నలిస్టు చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, హత్యలు నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న పాలకులు దోపిడీదారులు అక్రమాలను వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం ఆటవిక చర్యలని అన్నారు. ప్రజల జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్న వారి అక్రమాలను మీడియా వెలుగులోకి తీస్తుంటే తట్టుకోలేని అక్రమార్కులు రాజ్యం ముసుగులో దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు. పత్రికా స్వేచ్చను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడు దామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయా లని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళులర్పించారు. సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్, జిలకర రమేష్, మొదుంపల్లి సాగర్, ఈదునూరు జైపాల్, జాపతి సంజీవ్, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి, ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఎస్సీ కాలనీ పాఠశాల సిబ్బంది, ఎంఈఓ సిరిమల్ల మహేష్, పిల్లలు, వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఈర్ల సమ్మయ్య, ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమతలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోయల్కర్ స్వప్న, మాధవి, చెన్నూరి భారతి, శైలజలు, తూండ్ల అరుణ కిరణ్‌లు పూలమాలలు, శాలువాలు, మేమంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, జెడ్పిహెచ్ఎస్ కాల్వశ్రీరాంపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతపడే స్థితిలో ఉన్న ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలను ఈర్ల సమ్మయ్య దాతల సహకారంతో పాటు తన సొంత డబ్బులు ఖర్చు చేసి, అన్ని విధాల పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. ఎస్సీ కాలనీ పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేయడమే కాకుండా 11 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఈర్ల సమ్మయ్యను అభినందించారు. ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా మిగతా ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల్ని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించి ప్రధాన స్థానంలో నిలిచేలా చేశారని ఈ సందర్భంగా ఆయన ఈర్ల సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు. అలాగే విజయలక్ష్మి, సమతలు పాఠశాల పిల్లల్ని తమ కన్నబిడ్డల్లాగా చూసుకునేవారని, వారికి చక్కటి విద్యను అందించారని అన్నారు. పాఠశాల పిల్లలు చేసిన నృత్యాలు పలువురుని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోయల్కర్ స్వప్న, సన్మాన గ్రహీతలు ఈర్ల సమ్మయ్య, ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, ఉపాధ్యాయినులు మాధవి, భారతి, శైలజ, తూండ్ల అరుణ కిరణ్, తల్లిదండ్రులు, పిల్లలు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## మండల చెస్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ మండలచేస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి మరియు పరిసర ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఆసక్తి గల యువతకు ఏకాగ్రతతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో మరియు మన భారతీయ సాంస్కృతిక వారసత్వ క్రీడ చదరంగం పట్ల మక్కువ పెంచడానికి ఈ కార్యవర్గం పనిచేస్తుందని ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు మరియు యువత ముందుకు వచ్చి త్వరలో మేము ఏర్పాటు చేయబోయే శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ కే యం సూరజ్ బాన్సింగ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల చెస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోక్కిస దేవేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా జూపాక ఉమామహేశ్వర్, ఉపాధ్యక్షులుగా కోటసదయ్య, చింతల దేవామణి, సంయుక్త కార్యదర్శిగా మెట్టు శ్రీకాంత్,మెట్టు శ్రీలేఖ, కోశాధికారిగా గాదర్ల లావణ్య,కార్యవర్గ సభ్యులుగా కల్వల అర్చన, దముక స్వాతి, గోపతి జోష్నా దేవి, తాటికంటి కావ్య,గుర్రం దివాకర్ గౌడ్, పొట్టాల కావ్య, భూషణవేన శ్రావణి లు ఏకంగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అనంతరం వేద వ్యాస పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక మెలకువలు నేర్పి ప్రోత్సాహక పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ పోటీల్లో జాలిగం వివేక్,చల్ల కళ్యాణ్, ఉయ్యాల జస్వంత్, కొలగాని మనిద్వీప్,జనగామ రోహన్‌లు విజేతలుగా నిలిచారు.

## 76 సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులకు 345 దరఖాస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఏపీఏ డివిజన్ ఫరిది అడ్రియాల గనిలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఓపెన్ కాస్ట్‌లో సర్ఫేస్‌కు బదిలీ చేయడానికి యజమాన్యం దరఖాస్తులు కోరింది. 76 సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులకు దరఖాస్తులు కోరగా,345 మంది అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరు సర్ఫేస్ కు వెళ్లడానికి ప్రత్యేక గైడ్ లైన్స్‌ను రూపొందించామని జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావులు తెలిపారు.

## నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన

### - అధికారులను సన్మానించిన చైర్మన్ తిరుపతిరెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను వరంగల్ డి ఈ ఎల్లేష్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్‌లు పాలకవర్గం, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించబోయే మార్కెట్ కార్యాలయ భవనం, రెండు కవర్ షెడ్లు, ప్రహరీ గోడలకు స్థల పరిశీలన చేశారు. నూతనంగా నిర్మించబోయే పనులకు స్థలాన్ని పరిశీలించి, నిధుల కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తెలిపారు. అంతకుముందు స్థానిక కార్యాలయానికి నూతనంగా విచ్చేసిన అధికారులతో పాటు, స్థానిక నాయకులను చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డితో పాటు పాలకవర్గం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, ఎండి కలిమొద్దీన్, కొత్తూరి మొండయ్య, మార్కెట్ డైరెక్టర్లు ఏనగంటి రవి, ద్యాగేటి రామ చంద్రం, నాయకులు గాజుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రభాకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంథని పట్టణానికి చెందిన పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నలమసు. ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు నియామక పత్రమును హైదరాబాదులోని కార్యాలయంలో అందజేశారు. ఈయన నియామకం పట్ల 8 ఇంక్లైన్ కాలనీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అనంతుల రాజు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వాసవి మాత ఆశీస్సులతో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామములో ఆకుల శ్రావణ్,పిట్టల రాజమ్మ,ఆకుల రామయ్య, పొలు దాసరి చంద్రయ్య,ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం పరామర్శించారు. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నేడు ప్రత్యేక లైన్స్ క్లబ్ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ఆదర్శనగర్‌లో లైన్స్ క్లబ్ కమాన్పూర్ మండల అధ్యక్షులు సాన రామ కృష్ణారెడ్డి నివాస గృహంనందు ప్రత్యేక లైన్స్ క్లబ్ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కమాన్పూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

## క్షణికావేషంలో భార్యాభర్తల మధ్య గొడవ

### - భర్త ప్రాణం తీసిన భార్య

**సూర్య వేములవాడ**



క్షనికావేశంలో భార్యాభర్తల మధ్య గొడవ కాస్త చినికి చినికి గాలి వానల మారి భర్త ప్రాణాలు పోయేలా చేసింది. వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామానికి చెందిన రౌతు మహిపాల్ సుజాత దంపతులు కుటుంబ కలహాలతో ఇద్దరు మంగళవారం సాయంత్రం తగ్గ పోరుగా గొడవకు దిగారు. ఇందులో భర్త మహిపాల్ బెడ్రూంలో అక్కడికక్కడే మృతి చెందగా, భార్య సుజాత ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది. విషయం తెలుసుకున్న వేములవాడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసే దర్యాప్తు చేపట్టారు.

# స్త్రీ నిధి రుణాలతో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

## - అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ



**సూర్య-గోదావరిఖని**

స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. పేద మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం స్త్రీ నిధి సంస్థ ఏర్పాటు చేసిందని, మహిళలు స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని, మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఇచ్చే అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండాలని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు స్త్రీ నిధి సంస్థ ద్వారా రుణాలను అందించే విధంగా స్త్రీ నిధి సిబ్బంది, మెప్మా సిబ్బంది చూడాలని, ప్రతి సంఘ సభ్యురాలు జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని, సమాఖ్య సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పొదుపు రుణాల రికవరీ 100 శాతం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలను అందించే సంఘ సభ్యులు ఆర్థిక సుస్థిరత జీవనోపాదులు పెంపొందించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి సుల్తానాబాద్, మంథని పట్టణ ప్రాంతాలలో మొత్తం 213 మహిళ సమాఖ్యలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు రూ.6 కోట్ల 11 లక్షల రుణాలను స్త్రీ నిధి ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రామగుండం పట్టణ సమాఖ్యలో 13 సంవత్సరాల తర్వాత స్త్రీ నిధి రుణాలు అందుబాటులోకి తెచ్చామని, రామగుండం సమాఖ్య సభ్యులందరూ రుణాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓసిపి-3 అర్వీఆర్ పని స్థలాలను పరిశీలించిన డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 ప్రాజెక్ట్‌లో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న ఆర్వీఆర్ పని స్థలాలను సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్, పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. వారు ముందుగా వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను, అలాగే ఆర్వీఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డెన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాలు వెనుక బడుటకు గల కారణాలను అడిగి తేలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలు పెంచుకోవాలని, యంత్రాల వినియోగం పెంచుకోవాలని గుత్తేదారుకు సూచించారు.వారి వెంట వెంట ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య , ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ప్రాజెక్ట్ అధికారి మధుసూధన్, ఓసిపి-3 సర్వే అధికారి నర్సింగారావ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఇతర అధికారులు మరియు ఆర్వీఆర్ గుత్తేదారు ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## 9న విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో ఆవరణలో ఈ నెల 9 వ తేదీన విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు వరంగల్ తెలంగాణ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి.వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మర్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. టెక్నికల్ మెంబర్ కె రమేష్ ఫైనాన్స్ మెంబర్ చరణ్దాస్ ఇండిపెండెంట్ నెంబర్ ఎం రామారావులు ఈ వినియోగదారుల సదస్సులో పాల్గొంటారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ

**సూర్య ఓదెల**



ఓదెల మండలం నాంసాని పల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక యువకుడు ఇరవేణి శ్రీకాంత్ స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా స్థానిక శాసనసభ్యులు విజయ రమణారావు పాల్గొని దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి దుస్తులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎర్ర రమేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణము, గ్రౌండ్ లెవెలింగ్, టాయిలెట్స్ వంటి అభివృద్ధి పనులకు పది లక్షల రూపాయల హామీ ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




రోడ్డు భద్రత నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జి డిటిఓ ఎస్ కె మసూద్ అలీ, ఎంవీఐ స్వప్న, ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో విద్యార్థులకు, సుల్తానాబాద్ లో లారీ ఓనర్లు, డ్రైవర్లకు మంగళవారం రోడ్డు భద్రత నిబంధనలపై వేర్వేరుగా అవగాహణ కల్పించారు. వాహనాలకు అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. విద్యార్థులు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లారు యూనియన్ నాయకులు, సభ్యులు, విద్యార్థులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలనూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య ఓదెల**



కొలనూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు కు గ్రామానికి చెందిన అఖిల పక్షాల నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లాల్లో కొత్త మండలాలు తెరపైకి రావడంతో కొలనూర్ గ్రామాన్ని కూడా మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలతోపాటు గ్రామానికి దగ్గరగా ఉన్న అంకంపల్లి, మడిపల్లి, హరిపురం ,గోపరపల్లి, ఉప్పరపల్లి తదితర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేలు కలిసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ శంకర్, రవి, మడుపు అంజయ్య ,ఎస్పి రాజయ్య గౌడ్, చందు, బిజెపి నాయకులు కర్రే సంజీవరెడ్డి ,తాజుద్దీన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని అర్బన్ కస్తూర్బ పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ వైద్య శిబిరం లో 174 మంది విద్యార్థులనులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు స్వప్న, హన్మాజిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డా మధు ప్రవచిని, డా స్వప్న, డా సాయి వైష్ణవి, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలు పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతుని పేట, మారేడుగొండ, గుర్రంపల్లి నర్సరీలను డిఆర్డిఓ కళాందిని మంగళవారం ఆకస్మికంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె వచ్చే సీజన్ వేసవికాలం దృష్ట్యా మొక్కలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట ఏపీవో రమేష్ బాబు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రాన్ని అప్పులా పాలు చేశారు

**సూర్య ముస్తాబాద్**



మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కొ కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఆధ్వర్యములో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి సంబంధించిన 800ల ఎకరాలను బిఆర్ఎస్ హయాములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టాలు చేసుకున్నారు.ఇలా కబ్జాకు గురైన భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పజేప్పలని, లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.తదనంతరం, ఎన్ఎస్ యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ ను,ముస్తాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జినుక పవన్ ను కనమేని చక్రధర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమములో మాజీ ఏఎంసి చైర్మన్ అంజన్ రావు,మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య,కలకొండ కిషన్ రావు,ఏనుగు వేణు,కనమేని శ్రీనివాస్ రెడ్డి,తోట దర్మెంధర్,మాజీ కో అప్షన్ సభ్యులు,శాదులు పాప,జంగా రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత-ఒకరి రిమాండ్

**సూర్య, ఇల్లంతకుంట**




అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసి,ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు పొత్తురు గ్రామశివారు లో గల బిక్క వాగు నుండి వెల్జిపుర్ గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నుపట్టుకున్నట్లు తెలిపారు. సోనవేణి నాగరాజు ను రిమాండ్ కు తరలించారు.

## ఎమ్మార్పీఎస్ ఫ్లెక్సీ చింపేసిన దుండగులను శిక్షించాలి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)మంద కృష్ణ స్థానిక నాయకుల ఫొటోలతో నూతన సంవత్సర సంక్రాంతి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ పాత గ్రామ పంచాయతీ దగ్గర గ్రామపంచాయతీ దుకాణ సముదాయం పైన ఎమ్మార్పీఎస్ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మంగళవారం గుర్తుతెలియని దుండగులు ఆ ఫ్లెక్సీలు చింపివేయడంతోమంగళవారం సాయంత్రం కామారెడ్డి- సిద్దిపేట ప్రధాన రహదారిపై తెలంగాణ స్తూపం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు చింపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వెంటనే ఎస్ ఐ శ్రీకాంత్ సిబ్బంది తో కలిసి అక్కడికి చేరుకొని వారిని శాంతింప చేశారు.



## నేడు గాలిపల్లి సహకార సంఘ భవనం ప్రారంభం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి, కేడిసిసిబి చైర్మన్ కొండూరి లు రాక**

**సూర్య, ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన భవనంను మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కేడిసిసి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావుల చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లు ప్యాక్స్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు.గాలిపల్లి ప్యాక్స్ పరిధిలోని గాలిపల్లి, జవారిపేట, తాళ్లపల్లి, పత్తికుంటపల్లే, వంతడుపుల గ్రామాల రైతులు, నాయకులు, సభ్యులు, తాజా మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్నా స్పందించని రాష్ట్ర ప్రభుత్వం

**- ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని శర్మ నగర్ కాలనీలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిన్నటి రోజున ఫుడ్ ఫయిజన్ కావడంతో 31 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు.దీనికి నిర్లక్ష్యం చేసిన అధికారులను RCO ని వెంటనే సస్పెండ్ చేయాలి అని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వినర్ పూసల విష్ణు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పూసాల మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్ గురుకులలు జైల్ల కన్నా హీనంగా దుర్భర స్థితిలో ఉన్నాయి. 30 నుండి 50 రూపాయలతో మూడు పుట్టల భోజనం హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరైన భోజనం అందించడం లేదు అక్కడి పరిస్థితులను పట్టించుకోవడం లేదు. ఏడేండ్లుగా మెస్ చార్జీలు పెంచడం లేదు. రూ. 30 పెడ్తే బయట ప్లేట్ఇడ్లీ కూడా రావట్లేదు. కానీ సర్కారు మాత్రం ఆ ముప్పై రూపాయల్లోనే ఒక్కో స్టూడెంట్కు రోజుకు మూడుపూటలా క్వాలిటీ ఫుడ్ పెట్టాలంటున్నది. ఎలా నాణ్యమైన ఆహారం అందుతుంది. బర్ల కొట్టాల కన్నా హీనంగా రాష్ట్రములో హాస్టల్స్ గురుకులాలు ఉన్నాయి. మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి.రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పిన విధంగా సన్న బియ్యం ఎక్కడ ఇస్తలేరు, సన్న బియ్యం బదులుగా ఫలిష్ దొడ్డు బియ్యం ఇస్తున్నారు నెలకు 3వ తరగతి నుండి 7తరగతి వరకు 950 మెస్ చార్జీలు .. 8తరగతి నుండి 10వ తరగతి1100 ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు 1500 ఈ మెస్ చార్జీలు ఇస్తున్నారు.హాస్టల్స్ కి పర్మినెంట్ వార్డెన్ లను నియమించాలి. బెడ్స్, ఫ్యాన్స్, గ్రిజర్లను ఏర్పాటు చేయాలి.శిథిల




వ్యవస్థలో ఉన్నటువంటి %ాజ,ా,దీజ వీఅఅశీతీఔఎ% గురుకుల రెసిడెన్సీ హాస్టల్లో ను నూతన భవనలు ఏర్పాటు చేయాలి. స్విపర్స్ లేక విద్యార్థులు స్విపర్స్ గా పని చేస్తున్నారు మరుగుదొడ్లు శుభ్రం లేక రోగాల బారిన పడుతున్నారు ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో ఆహారం బాగా లేక విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు అంటే సమస్యలు ఎంత తీవ్రతరం ఉందో అర్థం అవుతుంది.ఈ కార్యక్రమం విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రసూరి ప్రవీణ్, నగర కార్యదర్శి బామండల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నాడు శ్రీ వర్ధన్,గోసుకుల విగ్నేష్, జోనల్ ఇన్చార్జులు విష్ణు, అనిల్,యోగేష్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, ఆకాష్, రఫీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా శిరీష నియామకం

**సూర్య, హుజురాబాద్**



వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటి హుజు రాబాద్ నియోజ కవర్గం ఇంచార్జీగా ఆకినపల్లి శిరీష ప్రవీణ్ని నియమి ంచారు. చెల్పూ రు గ్రామానికి చెందిన శిరీష ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలలో ఆమె చురు కుగా పాల్గొనేదని, ఆమె కృషికి గుర్తింపుగా పదవి లభించిందని అన్నారు.

## మోడల్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి ప్రవేశపరీక్ష ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 7,8,9,10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కూడా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. కాగా ఈ దరఖాస్తులు ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 3న హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 13 న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 6వ తరగతి వారికి, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు 7, 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## రైతుల హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిఆరెస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీనరావు**

**సూర్య గంగాధర**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీనరావు అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో రైతులకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 15000 ఇస్తానని మాట మార్చి ముఖ్యమంత్రి ఇప్పుడు ఎకరానికి 12000 ఇస్తామని ప్రకటించడం సరైన కాదన్నారు. హామీలు నెరవేర్చకుండా పాలాభిషేకాలు పండగలు చేసుకోవడం పై మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేయడం, మహిళలకు 2500ఇవ్వడం,పండించే ధాన్యానికి బోనస్ ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. పెన్షన్ పెంచుతామని ఇంతవరకు మాట ఎత్తకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాగి మహిపాల్ రావు, ఆకుల మధుసూదన్, దామోదర్, జోగు లక్ష్మిరాజాం, కంకణాల విజేందర్ రెడ్డి, అదిమల్లు, ముక్కెర మల్లేశం,రామిడి సురేందర్, ఆకుల శంకర్, దూలం శంకర్ గౌడ్, మల్లె పెల్లి గంగాధర్ ఎండి నజీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## డప్పు కళా నాయకుల జిల్లా కమిటీ ఎన్నిక

**సూర్య వేములవాడ**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ నాయకత్వంలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్షల డప్పులతో మహా ప్రదర్శన విజయవంతం చేయడం కొరకు డప్పు కళా నాయకుడు రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచే భరత్ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి డప్పు కళ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా డప్పు కళా నాయకుల జిల్లా కమిటీ నియమించారు. జిల్లా అధ్యక్షులుగా గజ్జల అశోక్, ఉపాధ్యక్షులుగా ఎలుపుల దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా అంతడుపుల గణేష్, కార్యదర్శిగా పూడూరి సంజీవ్, పోత్తూరు రాజు, గౌరవ అధ్యక్షులుగా ఆకునూరి దేవయ్య, మాట్ల తిరుపతిని నియమించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, గుండేటి రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి, కో కన్వీనర్ సవణపల్లి, రాకేష్, దొబ్బల ఆనంద్, వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు తర్రీ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, కొమ్ము శంకర్, సాగర్, శ్రీధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనగ్న ప్రదర్శనతో బీఆరెస్ నిరసన

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ రూరల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా, అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆరెస్ సీనియర్నా యకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవిలు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులలో కోత విధించిన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక వైఖరిని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నప్పటికీ రైతులను మోసం చేస్తూ కాలం వెలదీస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అధికారం కోసం అసత్య ప్రకటనలు, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకుని ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. రైతు భరోసా ప్రతి ఎకరానికి 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతన్నల సంక్షేమం కోసం భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని రైతు సమాజానికి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయని యెడల రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోలి మహేష్, నరాల శేఖర్,సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు,గడ్డం హనుమాన్లు, బాల్రెడ్డి అంజని కుమార్ కటక మల్లేశం శ్రీకాంత్ గౌడ్, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, అంజద్ పాషా,పసుల ఆంజి ,పిట్టల వెంకటేష్ యామ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అనంతారంలో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ.

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్ బొల్లం రేణుక-వెంకటేశం గృహంలో అయ్యప్ప మహ పడిపూజ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గురు స్వాములు ఎర్రోజు గోపాల్ చారి, రఘు స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించి,స్వామియే శరణం అయ్యప్ప,శరణం శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అనంతారంలో మార్మోగింది.ఈ మహ పడిపూజ మహోత్స వానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపిం చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మంథనిలో ఇంటర్మీడియెట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం రోజు 'టెలి మానస్' ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష సూచనల మేరకు విద్యార్థులకు టెలి మానస్ కౌన్సిలర్లు డా.ఓర్సు రాయలింగు,శ్రీమతి ఇనుములపల్లి జ్యోతి విద్యార్తులకు పరీక్షల వల్ల భయం పొగట్టడం,మానసిక ఒత్తిడిని జయించడం ఎలాగో చెప్పడం జరిగి ంది. విద్యార్థులను ఉద్దేశించి టెలి మానస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ రానున్న పరీక్షలలో భయాన్ని విడిచి ఆత్మస్థైర్యంతో ముందుకు ఎలా వెళ్ళాలి మాన సిక ఒత్తిడిని ఎలా జయించాలి,పట్టుదలతో చదివితే విద్యార్థులు విజయం సాధిస్తారని, ఖచ్చితమైన ప్రణాళిక వేసుకొని చదివితే తప్పకుండా పరీక్షలలో ఉత్తీర్ణులౌతారని తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకు ండా ఉండి అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువు తూ,రాస్తూ ఉంటే తప్పకుండా పరీక్షలలో విజయం పొందుతారని కౌన్సిలర్ ఇనుములపల్లి జ్యోతి తెలిపారు.అలాగే కళాశాల ప్రధానాచార్యులు కోట ఉష మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండి,చదువును శ్రద్ధగా చదివితే తప్పకుండా పాస్ అవుతారని,విద్యార్థులు మనుసు పెట్టి పట్టుదలతో కష్టపడి చదివితే ఎటువంటి భయాలు లేకుండా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు,బోధనేతర సిబ్బ%శీ%ది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ కు నూకలమర్రి యువకుల ఎంపిక

**సూర్య వేములవాడ**





హైదరాబాదులోని దోమలగూడ కాలేజీలో సౌత్ జోన్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ కు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు భుక్య రిత్విక్, గోగులత్ సాయి చరణ్ లు మంగళవారంఎంపిక కావడం పట్ల రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొత్తూరు నరేష్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పొత్తూరు నరేష్ మాట్లాడుతూ నూకలమర్రి గ్రామం నుండి క్రీడల్లో రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో క్రీడల్లో ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థులు ఉండడం గర్వకారంగా ఉందని అన్నారు. రూరల్ మండలాల విద్యార్థులు క్రీడల్లో రాణించి వేములవాడకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నరేష్ ఆకాంక్షించారు.

## ఫెండింగ్ లో వున్న జిపిఎఫ్, మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**- డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూంకుంట నరేందర్ రెడ్డి**

**సూర్య. ఇల్లంతకుంట**



నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయడంతో పాటు,గత నాలుగు డిఏ లను,ఫెండింగ్ లో వున్న జి పి ఎఫ్,మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూంకుంట నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డిటిఎఫ్ 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ని ప్రధానోపాధ్యాయులు రాణి, డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి,డి టిఎఫ్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డిలు మాట్లాడు తూ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను. శ్రీనివాస్, ఆనంద్ కుమార్,దావీద్, సురేష్. సంజీవ్,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# రైతులు, రైతు కూలీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**- ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో వ్యవసాయ కూలీలకు ధీమా**
**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు వరంలాం టిందని, ఈ పథకం వారికి ధీమా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పీసీసీ పిలుపు మేరకు కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నగరం లోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రవ ానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగి ంచారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పార్టీ నాయకులతో కలిసి పాలా భిషేకం చేశారు.అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఈ కొత్త పథకం ప్రభుత్వం అమల్లోకి తెస్తున్నద న్నారు. రైతు, రైతు కూలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా ఈ పథకాలను అమలు చేయనున్నదన్నారు. కూలీలకు ఇబ్బంది తలెత్తకుండా ఆనాడు కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఏటా రైతు బంధు కింద 10 వేలు ఇస్తే, ప్రజా ప్రభుత్వం నేడు 12 వెలు ఇవ్వనున్నదని, వ్యవసాయం చేసుకోవునే రైతులకు రైతు భరోసా ఇస్తున్నామన్నా రు.కోనుగోలు కేంద్రాలలో గత ప్రభుత్వం దోపిడీ చేసిందని, గత ప్రభుత్వం హయాంలో రైతులు కోనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాసే వారని,కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా వర్తించదని, సాగు చేసే రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, , కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, రాజేశం, మడుపు మోహన్, కర్ర ప్రసన్నరెడ్డి, ఎస్. ఎల్.ఎన్ గౌడ్, ఎండీ మొహసిన్ , శ్రావణ్, రాజేశం,పులి ఆంజనేయులు గౌడ్, రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, తాళ్లపల్లి సంపత్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కోంద్ర సురేశ్, శంకర్, ఇఫ్రాన్,బండారి రమేశ్, కొండల్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి, పోల్ రమేశ్,రాము పాల్గొన్నారు.




## ఆంధ్ర కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఆల్ఫోర్స్

**- ఎమ్మెల్సీగా గెలిపించాలని వినతి**

**- ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**

ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటుగా తెలంగాణ వ్యాప్తంగా ఆల్ఫోర్స్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించానని రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేట్లు, గ్రామస్తులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తను పుట్టి పెరిగిన కొడిమ్యాల మండలాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కొడిమ్యాల మల్యాల మండలాల పరిధిలో ఒక యూనివర్సిటీ, నిరుద్యోగుల కోసం ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అన్ని పార్టీల నాయకులు గ్రాడ్యుయేట్లు గ్రామస్తులు కుల సంఘ సభ్యులు హాజరయ్యారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**సూర్య, ఇల్లందకుంట**



కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రభుత్వం వెంట నే అమలు చేయాలని మంగళ వారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీసులో వినతి పత్రాన్ని ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథికి అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విదంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలనీ బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ ను బిసి లకు కేటాయి స్తామన్నా హామీ సైతం అమలు కాలేదని, గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను అమలు పరచకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందన్నారు. .ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్, బీజేపీ మండల ఓబీసీ అధ్యక్షులు మురహరి శంకర్, కమ్మగోని అజయ్, తిప్పరాబోయిన సమ్మ య్య, చిలుక వీరాస్వామి, సురేందర్, మురళీ, దుర్గయ్య, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ కోసమే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు

**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదా లను దృష్టిలో ఉంచుకొని హుజురా బాద్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని హుజుం ాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని సైదాపూర్ మూల మలుపు వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా పనులను ఏసిపి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాల సంఖ్య చాలా వరకు తగ్గించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికిల్స్ సీజ్ చేయడంతో పాటు వారి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోటివేషన్ శిక్షణ తరగతులు

**సూర్య, వీణవంక**



వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి, బైపిసి, సీఈసీ మొదటి, ద్వితీయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్, టైం మేనేజ్ మెంట్, పరీక్ష సమయంలో ఒత్తిడి మీద ప్రత్యేక శిక్షణ తరగతుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమం కై బ్రైట్ లైఫ్ కో ఆర్డినేటర్ వీణవంక మండల్ (మాస్టర్ సోషల్ వర్క్ కాకతీయ యూనివర్సిటీ) కౌన్సిలర్, మోటివేటర్ స్పీకర్ తాళ్లపెల్లి కుమార స్వామి చే ప్రత్యేక శిక్షణను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ గురించి వివరించారు. విద్యార్థులు ముఖ్యంగా చెడు వ్యసనాలకు, ఆకర్షణలకు గురి కాకుండా భవిష్యత్తులో వారి యొక్క ప్రతిభను వారికి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలు ఏ విధంగా వాడుకొని ఉన్నత స్థాయిలో ఎలా వెళ్లాలి, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, పట్టుదలతో, కృషితో సాధించాలని, సమాజానికి విద్య ఆవశ్యకత ఎంత ముఖ్యమో తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల నివారణకు అవగాహన, సైబర్ క్రైమ్ లాంటి సోషల్ సర్వీస్ లు అందరూ వారి యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులు ప్రతి అవకాశం ఎలా ఉపయోగించుకోవాలో, విద్య పైన విలువైన సలహాలు సూచనలను చేశారు. పరీక్ష సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఎలా అధిగమించాలి, విద్యార్థి దశలో ఉన్న విలువైన సమయాన్ని, టైం మేనేజ్ మెంట్ ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. మారుతున్న సమాజంలో ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువ లభిస్తు న్నాయి, ప్రస్తుత సమాజంలో ఏఐ రంగాల్లో, సైన్స్ టెక్నాలజీ, ఐటి రంగం, వాణిజ్య రంగం, సోషల్, సైన్స్ లాంటి అవకాశాలు ఉన్నాయని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, సిబ్బంది రామ్ మోహన్, భాస్కర్, శోభన్ బాబు, కత్తెరశాల జైపాల్ రెడ్డి, కరుణ, శైలజ, స్వప్న, కల్పన, సుమలత తో పాటు సోషల్ వర్కర్స్ తొట్ల రాకేష్, కోరే రాకేష్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు పలు గ్రామా లలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లాకొండ చంద్ర సాయబు తల్లి అనారోగ్యం తో మరణించడం తో వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శిం చారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి రాజారెడ్డి,కొయ్య డి మహిపాల్ రెడ్డి,చింతల పెల్లి గంగారెడ్డి,మీనుగు అంజయ్య,పెద్ద గంగారెడ్డి,దానవేని రాజు,ప్రవీణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ

**- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్.**

**సూర్య సారంగాపూర్**



రైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని జగిత్యాల జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. మంగళ వారం సారంగాపూర్ మండలంలోని పోచంపేట్ గ్రామంలో రైతులకు పశు వైద్య ,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 104 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టు నిల్వకపోవడం సమస్యకు, గర్భశోగ సంబంధిత వ్యాధులకు చికిత్స, కట్టుకురానిపై పరీక్షలు వివిధ రకాల వ్యాధులకు చికిత్స దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పాడి రైతులకు పశుపోషణ పశుగ్రాస పెంపకం ఉపయోగాలు ఖనిజలవన మిశ్రమం ఆవశ్యకత అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్, సారంగాపూర్ మేడిపల్లి ధర్మపురి మండలాల పశువైద్యాధికారులు డాక్టర్ సునీల్, డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ సహాయం ఇబ్బంది షకీల్ ఖాన్ ,కొండల్, సంతోష్, నవీన్ పంచాయతీ కార్యదర్శి పాడి రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల..**



మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన సుంకపాక హనుమయ్య రామన్నపే ఎట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు మేము మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అలాగే తక్కలపల్లి గ్రామానికి చెందిన దొనకొండ చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 000 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి శనిగారపు తిరుపతి మ్యాక లక్ష్మణ్ కంచర్ల లక్ష్మణ చారి శ్రీ కోటి శ్రీకాంత్ కటకం వినయ్ ముత్యాల నరసింహారెడ్డి దూడం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

